ఏడుపుగొట్టు కథల పోటీలో కన్సోలేషన్ బహుమతి పొందిన కథ

కథ కంచికి...
(ఆంధ్రభూమి సకాలంలో రాకపోతే ఏడుపు)

మధ్యాహ్నం సరిగ్గా రెండు గంటలయ్యింది.

సావిత్రమ్మగారు వంట ఇంట్లో కొంగు పరచుకొని పడుకున్నారు.

ఆరోజు ఆదివారం కావడంవల్ల వాళ్ళ అమ్మాయి శైలజ ఇల్లంతా శుభ్రంగా సర్దుతోంది.

కాలింగ్‌బెల్ గట్టిగా మోగింది.

శైలజ తలుపుతీసి "ఏరా అన్నయ్య ఇంతసేపా! పొద్దుననగా వెళ్ళావు" అంది ఎష్టూరంగా.

"అవునే మా ఫ్రెండ్ ఇంటికెళ్ళాను. లేటయితే ఏం? తెచ్చాముగా ఆంధ్రభూమి" అన్నాడు చేతిలోవున్న ఆంధ్రభూమి వెల్లెలికి ఇస్తూ.

శైలజ గబుక్కున పుస్తకం తీసికొని కుర్చీలో కూలబడ్డది.

"అలా పుస్తకం పట్టుకు కూర్చోకపోతే వచ్చి కాస్త వాడికి కంచం పెట్టిపోరాదు" సావిత్రమ్మగారు సాగదీసింది.

"అదేనే అమ్మా! మువ్వు మగపిల్లాడు అంటూ అలా వెత్తివెక్కించుకోబట్టే వాడిలా తయారయ్యాడు" విసుగ్గా అంది శైలజ.

"సూ నోరు మూసుకోవే శైలూ" అంటూ కసిరాడు సుధీర్.

"అరె అన్నయ్యా..." గట్టిగా అరచింది శైలూ.

కంగారుగా మూశాడు అన్నం తినబోతున్న సుధీర్, శైలజ పకపకా నవ్వింది.

'ఏం లేదురా ఆంధ్రభూమి వాళ్ళు ఏడుపు కథల పోటీ పెట్టారు...

"ఆపావేం ఏమయ్యింది?"

"అయ్యో! కానీ పోటీ గడువు తేదీ అయిపోయిందిరా!" అంటూ చిక్కమొహం వేసింది శైలూ.

ఓష్ ఇంతే కదా! రేపు పరాసరి సికిందరాబాద్ వెళ్ళి వాళ్ళ ఆఫీసులో యిచ్చేసిరా... అయినా నీ కథ పడేది వెత్తబుట్టలోనే కదా!

ఛీ అపశకునం...

సుధీర్ పకపకా నవ్వాడు.

* * *

మర్నాడు పుదయం శైలజ ఆఫీసుకు శలవుపెట్టి హైదరాబాద్ నుంచి అర్జెంటుగా సికిందరాబాద్ ఆంధ్రభూమి ఆఫీసుకు వెళ్ళింది. అక్కడ రిసెప్షనిస్టు, శైలజ చేతిలోవున్న కవరు చూసి "ఏం కావాలండీ" అంది.

అమ్మో ఈ కథ వీళ్ళకి ఇస్తే పోటీగడువు తేదీ దాటిపోయిందని వెత్తబుట్టలో పడేస్తారు. పరాసరి ఎడిటర్ దగ్గరకే వెళ్ళాలి అనుకుంది శైలజ. "ఎడిటర్‌గార్ని కలవాలండీ" అంది.

"చూడండి మీరు వచ్చిన పనేమిటో చెప్పండి. ఎడిటర్‌గారికి చెప్తాను. అప్పుడాయన మిమ్మల్ని లోపలికి పిలుస్తారు!"

శైలజకి ఏం చెప్పాలో తోచలేదు

"నేను ఆయన్ని కలవాలండీ" ఖచ్చితంగా అంది.

"ఎందుకో చెప్పాలండీ! పర్సనలా? లేక ఏదయినా ఉద్యోగానికి... ఎందుకండీ"

"నేను మీ ఎడిటర్ని కలవాలండీ.... అంది శైలజ ఏడుస్తూ

"అమ్మబాబోయ్ ఇదెక్కడి పిల్లరా బాబూ ఇట్లా ఏడుస్తోంది అనుకుని కంగారు పడింది రిసెప్షనిస్టు.

"పరేవండి ఇప్పుడే ఎడిటర్‌గార్కి చెప్పివస్తాను కూర్చోండి"

మరో పదినిముషాలకు ఎడిటర్‌గారు శైలజను లోపలికి పిలిచారు.

"కూర్చో అమ్మ..."

నా పేరు శైలజండి... అంటూ భోరున ఏడ్చింది.

ఎడిటర్‌గార్కి పరిస్థితి అర్థంగాక కంగారు పడి "ఏమయిందమ్మా" అన్నారు.

"అదేనండి... ఏడు నాడు... అచ్చిన, చ్చిన సంధ్య అండీ...

"అయితే ఏమయ్యింది...

"ఏం లేదండి... మాకు ఆంధ్రభూమి చేతికి అందేనాటికే ఏడుపుకథల పోటీ గడువు దాటిపోయిందండి. నాకథ... తెచ్చానండి... అంది మళ్ళీ ఏడుస్తూ... ఎడిటర్‌గారు తేరికగా పూపిరి పీల్చారు.

"చూడమ్మా ఏడవకు ఇప్పుడు ముంచుకు పోయిందేం లేదు. పోటీ గడువు తేదీ పొడిగించామని దీని తరువాత ఆంధ్రభూమిలో ప్రకటించాము. కానీ అది యింకా మార్కెట్‌లోకి రాకపోవడం మూలాన నీకు తెలీలేదు" నవ్వారు ఎడిటర్.

శైలజ తడికళ్ళు తళుక్కున మెరిశాయి.

తను తెచ్చిన కథ ఆఫీసులో ఇచ్చేసి నవ్వుతూ వెడుతున్న శైలజను చూసి ఎందుకు ఏడుస్తూ వచ్చిందో, ఎందుకు నవ్వుతూ వెడుతోందో అర్థంకాని రిసెప్షనిస్టు వింతగా చూస్తూ వుండిపోయింది.

—జె.విజయలక్ష్మి
(హైదరాబాద్) *

మనకు నమ్మకాల అజ్ఞానాంధకారంలో మగ్గిపోతున్న సమాజానికి జ్ఞాన సూర్యోదయం

MSLO డా॥ సి. ఆనందారామం MSLO

ఆంధ్రభూమి సీరియల్ నవల

అర్ధరాత్రి సూర్యోదయం

వెల రూ. 20/-

పెరువడింది.

ఇటీవలి డైరెక్టు నవల జిగోలో రూ. 17/-

ఓ తండ్రీ, కూతురూ, కాడుకు బరిని రక్షించాలని మరొకరు ఆడుతున్న నాటకానికి రసవత్తర కథనం! సైకియాట్రిస్ట్ శాయినే ముప్పుతిప్పలు పెట్టిన యీ నవల మీరూ చదవండి!

ఇప్పటికి 3 ముద్రణలు పొందిన డైరెక్టు నవల

గర్ల్‌ఫ్రెండ్ రూ. 6/-

'శ్రీనివాస్.... ఇప్పుడు చెప్పు.... నేను ధర్మ చేతుల్లో చచ్చిన పతి వ్రతల స్వర్గానికి పోతానా? గర్ల్‌ఫ్రెండ్‌ల బ్రతికి నందుకు.... తగిన శిక్ష అనుభవించి నరకానికి పోతానా? నిర్ణయించు. స్వర్గమా? నరకమా?' వేదమరణిస్తూ చేసిన ఆక్రందన! చదివి మీరే నిర్ణయించండి!

మీకు కావలసిన పుస్తకాల ఖరీదు M.O. చేయండి. మామూలు పుస్తకం ఒక్కటే ఐతే పోస్టేజికి వి.పి. పెట్టిపంపిస్తాము. మిగతావైతే రిజిస్టర్డ్ పోస్టులో పంపుతాము.

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్

3237, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ - 500 003.